## జోగి రమేష్ కు బెయిల్ వచ్చిన సందర్భంగా ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గల పార్లమెంట్ పరిశీలకుడు సర్నాల తిరుపతిరావు .**





**(మైలవరం) జనవరి24: :జనసముద్రం న్యూస్ ప్రతినిధి**

లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం కు ప్రజలు తగిన రీతిలో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.
రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే తక్కువ దేశంలో 36 వ స్థానం లో ఉంది.అంతకంటే దిగజారటానికి ఇక లేదు. ఆఖరి అంకె 36.ఆ స్థానానికి మన రాష్ట్రాన్ని దిగజార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే..
జోగి రమేష్ కూటమి ప్రభుత్వం పెట్టె ఉడుత ఊపులకు బెదిరే రకం కాదులి రెట్టించిన ఉత్సాహం తో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ను బలోపేతం చేస్తారు తప్పనిసరిగా ఈ సారి అత్యధిక మెజారిటీ తో మళ్ళీ అసెంబ్లీ లోకిఅడుగుపెడతం. అని ప్రస్తావించారు .
ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర'

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.జనవరి తేది 24**



అల్లూరి జిల్లా కొయ్యురు మండలం మర్రి పాలెం లో డైరెక్టరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,మర్రిపాలెంలో 'స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర'కార్యక్రమంలో భాగంగా 'జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహించారు.
కళాశాల ఆవరణలో సంపూర్ణ పరిశుభ్రత సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ క్రరి సుధ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, పరిశుభ్రతలో విద్యాసంస్థలుసమాజానికిఆదర్శంగానిలవాలని,బహిరంగ మలవిసర్జన వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత దెబ్బతింటాయని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా శౌచాలయాలను వినియోగించాలని సూచించారు.తదనంతరంకళాశాల సిబ్బంది,విద్యార్థులు కలిసి కళాశాల పరిసరాలను పూర్తిగా పరిశుభ్రపరిచారు.
చెత్తను వేర్వేరు విధాలుగా సేకరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం వంటి చర్యలు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఎస్ఎ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సి.హెచ్.రాజుబాబు,కళాశాలఅధ్యాపకులు,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు -పాల్గొన్న మాజీ ఎంపీ, తలారి రంగయ్య.





**కుందుర్పి,జనవరి, 24,జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వై,యస్,ఆర్,సి,పి , సమన్వయకర్త ,తలారి, రంగయ్య స్వామివారిని దర్శించుకున్నారు.
బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు కుందుర్పి చేరుకున్న తలారి రంగయ్యకు స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.
అనంతరం ఆయన ఆలయానికి చేరుకోగా, ఆలయ అర్చకులు ఆయనకు సంప్రదాయబద్ధంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే స్వామివారిని దర్శించుకున్న అనంతరం, అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలను అందజేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య రంగయ్యకు స్వామివారి ఆశీర్వచనాలు అందించారు.
లోకకల్యాణం కోసం, నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం తాను స్వామివారిని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక వై,సి,పి, నాయకులు, భక్తులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భ గుడిలో కొలువై భక్తుల పూజలు అందుకొన్న బాలాజీనగర్ వెంకటేశ్వర స్వామి

**జనసముద్రంన్యూస్, పిఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, జనవరి 24:**



బాలాజీ నగర్ లో కొలువై ఉన్న వెం:టేశ్వర స్వామి వారి కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆ వెంకటేశ్వరుడు గర్భగుడిలో కొలువై ఉండి భక్తుల యొక్క విశేష సేవలను అందుకోవడం జరిగింది. గ్రామస్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు.
ఈ సందర్భంగా స్వామి వారిని గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించటం జరిగింది. ఆలయం లోపల అగ్నిగుండం ఏర్పాటు చేశారు. అలాగే స్వామి వారి జాతర సందర్భంగా భారీ ఎలక్ట్రిక్ ప్రభ, చిన్నపిల్లల డాన్స్ లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 1గం. నుండి రాత్రి 10 గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## వెల్వడంలో శివరాత్రి ముందస్తు సందడి

**(మైలవరం )జనవరి 24: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం లో వెలసిన శ్రీ బాల కోటేశ్వర స్వామి మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నారు ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు జరిగే వేడుకల కోసం గ్రామంలో రూ.2 కోట్ల సొంత నిధులతో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో పుల్లారెడ్డి, జయప్రకాశ్ రెడ్డి హనుమ రెడ్డి తమ దాతృత్వాన్ని చాటుకుంటూ వెల్వాడం గ్రామంలో సీసీ రోడ్డు, బీటీ రోడ్లు డ్రైనేజీ ప్రక్షాళన పనులు చేపడుతున్నారు . ఈ కార్యక్రమంలో వెల్వాడం కి చాలామంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు. ఎన్ ఆర్ ఐ , లు ఈ శివరాత్రి మహోత్సవాల్లో పాల్గొంటారు. కనివిని ఎరగని రీతిలో ఈ శివరాత్రి ఉత్సవాలను జరుపాలని వెల్వడం ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## తిమ్మయ్య గారి వెంకటరమణ భౌతిక కాయానికి నివాళులర్పించిన యనమల మదన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 24**

లక్కి రెడ్డిపల్లి మండలం చింతకుంటపల్లికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త తిమ్మయ్య గారి వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్
ఈకార్యక్రమంలోకావలి ఆంజనేయులు,చింతకుంటపల్లి బాబు, రిజ్వాన్ రామచంద్ర, రవి, రామకృష్ణ, ముక్తార్ అహ్మద్, మక్బుద్, కావలి కిరణ్, ఓమేష్,టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అందరూ భాగస్వాములు కావాలి :ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా జనవరి 24 ద్వారకాతిరుమల.**

స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగ్యస్వాములు కావాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ద్వారక తిరుమల మండలం మరంపల్లి గ్రామంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కార్మికులతో కలిసి పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలుపరిశుభ్రతతోనేమనమందరిఆరోగ్యవంతంగా జీవిస్తామని అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి స్వచ్ఛఆంధ్రనిర్మాణానికిప్రజలందరూసహకరించాలని అందరి భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు.మండల స్వచ్ఛ రథం జెండా ఊపి శనివారం ప్రారంభించారు.




ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి రాధాలక్ష్మి , రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్, కూచిపూడి ఉదయ భాస్కర్ , రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ , ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు , సొసైటీ చైర్మన్ లు అక్కిశెట్టి సుధాకర్ , బొబ్బ రాము , రేగంటి రాంబాబు , జడ్పీటీసీ శ్యామ్యులు , ఎంపీడీవో ప్రకాష్ , ఎస్సై సుధీర్ , మండల పార్టీ నాయకులు నాదెళ్ల సురేంద్ర ,నాదెళ్ల వేణు నాదెళ్ల వెంకటేశ్వరరావు , గ్రామ పార్టీ అధ్యక్షులు చిలుకూరి విశ్వేశ్వరరావు ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ , గోపాలపురం నియోజకవర్గ ఐ టి డి పి అధ్యక్షులు కొత్తపల్లి భరత్ ,మండల ఐ టీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలాజీ , మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాల రావు , అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల స్థాయి అధికారులు,ప్రజలు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండలో సాసా కార్యక్రమం.



**పుల్లల చెరువు,జనవరి 25జనసముద్రం న్యూస్.**

మండలంలోని రాచకొండ గ్రామంలో సాసా కార్యక్రమం శనివారం జరిగింది.సాసా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ జరిపి ప్రతిజ్ఞ చేయించారు.తడి చెత్త,పొడి చెత్త ను వేరు చేసి క్లాప్ మిత్ర లకు అందించాలని ఎంపిడివో మరియదాసు గ్రామస్థులకు సూచించారు.గ్రామ పంచాయతీలో శానిటేషన్ ను పరిశీలించారు.యు ఎఫ్ ఎస్ సర్వే గురించి ఎంపిడివో ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం సచివాలయాన్ని ఎంపిడివో మరియదాసు తనిఖీ చేశారు.సచివాలయ ఉద్యోగులకు హాజరు,అన్ని సర్వేలను ఖచ్చితంగా చేయాలని ఆదేశించారు.గ్రామ సచివాలయం పరిధిలో జరుగుతున్న ఫ్యామిలీ యూనిఫైడ్,ఫ్యామిలీ మ్యాపింగ్ సర్వే ను ఎండివో మరియదాసు పరిశీలించి సూచించారు.సాయంత్రం వేళల్లో సర్వర్ స్పీడ్ గా ఉందని,ఉద్యోగులు గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిడివో, సచివాలయ ఉద్యోగులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతి పౌరుని బాధ్యత మార్కెట్ యార్డ్ చైర్మన్ సెఫినాయక్ ఎంపీడీవో రెడ్డయ్య





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 24**

లక్కిరెడ్డిపల్లి మండలంలో స్థానికంగా ఉన్న గ్రామ సచివాలయం నందు మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండలాధికారులు టిడిపి నాయకులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్ఎండి షఫీ నాయక్, ఎంపీడీవో రెడ్డయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్క పౌరుడు తమ బాధ్యతగా పాల్గొనాలని సూచించారు ప్రతి ఒక్కరు తమ వంతుగా తమ చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీటిని ఇంటి నివాస ప్రాంతాల్లో నిల్వ లేకుండా చూసుకోవాలని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలనిపొడి చెత్త తడి చెత్త వేరుచేసి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య వాహనానికి అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు, తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరామ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రతి బాలికకు భద్రత విద్య గౌరవం కల్పించడం మన బాధ్యత.

**-ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం .సమాజంలో ప్రతి బాలికకు**



**కుందుర్పి, జనవరి, 24 జనసముద్రం న్యూస్ :.**

సమాజంలో బాలికలకు భద్రత, విద్య గౌరవం కల్పించడం మన అందరి బాధ్యతని ఉపాధ్యాయుడు బొమ్మయ్య అన్నారు. మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవంను బాలికల మధ్యన ఉపాధ్యాయులు అత్యంత ఘనంగా నిర్వహించారు. బాలికలు సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు బొమ్మయ్య అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు బొమ్మయ్య మాట్లాడుతూ
ఆడపిల్లను సమాజంలో చిన్నచూపు చూస్తున్నన్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. ఆడ పిల్లలు పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు.
వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి సారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది అని వివరించారు. అందులో భాగంగానే 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది అని విద్యార్థులకు తెలియజేశారు.
తల్లిదండ్రులు ఆడపిల్లలకు చిన్నవయసులోనే పెళ్లిల్లు చేయకూడదని చెప్పారు , బాలికలును బాగా చదివిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరాయుడు , ఉపాధ్యాయులు, నాగేశ్వరి, సురేష్, లోకేష్, రాజా పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం






**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 24**

లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరిబా విద్యాలయం నందు బాలికా దినోత్సవం శిశు సంక్షేమ శాఖ అధికారిని జహారాబి ఘనంగా నిర్వహించారు బాలికలను ఉద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ ఆడపిల్లలంటే అబలలు కాదు అన్ని రంగాల్లో రాణించే సబలలు అని, బాలికలు చదువుకుంటే ఇంటితోపాటు,పల్లెలు, దేశం ప్రపంచం అభివృద్ధి చెందుతాయని సమాజంలో చైతన్యం వెల్లువిరుస్తుందని పేర్కొన్నారు బాలికలలను ఉద్దేశించి బాలికల హక్కుల గురించి తెలియజేశారు పుట్టిన ప్రతి ఆడపిల్లకు విద్యను అందించాలని అంగన్వాడి సెంటర్ల నందు, ప్రభుత్వ పాఠశాలల నందు బాలికలకు నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు బాలికలు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ,లింగ వివక్షత,లైంగిక వేధింపులు, సమాజంలో కానీ మీ ఇళ్లలో కానీ ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు దాదబి రూపా లక్ష్మి హుస్సేనమ్మ కేజీబీవీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి పాఠశాల స్టాఫ్ స్కూల్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రం తనిఖీ.

**పుల్లల చెరువు,**
**జనవరి 25, జనసముద్రం న్యూస్.**



పుల్లల చెరువు మండలం రాచకొండగ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపిడివో ఎం.మరియదాసు శనివారం తనిఖీ నిర్వహించారు. పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు.అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు.పిల్లల ఎత్తు,బరువు ను ఆడిగితెలుసుకున్నారు.మెనూ ప్రకారం పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తుంద ని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సు హించారు.

## నేడు లక్కిరెడ్డిపల్లి లో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



- గడప లోపలే కులం గడప దాటితే హిందువులం
- హిందూ సంఘం నాయకులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 24**

లక్కిరెడ్డిపల్లె మండలం లో జనవరి 25 వ తేదీన ఆదివారం 10 గంటల నుండి ఒంటిగంట వరకు స్థానిక పి జి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు హిందూ బంధువుల హిందూ సమ్మేళనాని జయప్రదం చేయాల్సిందిగా హిందూ సంఘ నాయకులు పిలుపునిచ్చారు ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీ నాగేశ్వరరావు విశ్వహిందూ మహాసంగ్ బారత్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య వక్తలుగా శ్రీ బండి బాలాజీ హిందూ చైతన్య వేదిక ప్రాంత సహ సంయోజక్ పాల్గొంటారని తెలిపారు హిందూ బంధువులారా భారతదేశశీ వేద భూమి కర్మభూమి, పుణ్యభూమి, మరియు పవిత్ర భూమి "సర్వే భవంతు సుఖినో," అనగా సృష్టిలో ఉన్న అన్ని జీవరాసులు సుఖంగా ఉండాలని ప్రార్థన చేసేది ఒక్క హిందువే "రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ " స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ సమ్మేళనం వైభవంగా నిర్వహించాలని హిందూ సమ్మేళనా సమితి నిర్ణయించడమైనది కులం ఇంటి వరకే పరిమితం గడప దాటితే మనమంతా హిందువులం అనే భావన, నిర్మాణం చేయడం మన దేవాలయాల వ్యవస్థను పరిరక్షించుకోవడం సామాజిక సమరసతను నిర్మాణం చేయడం కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ సమ్మేళన ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమానికి సకుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సంఘ నాయకులు కోరారు.

## అనంతవరంలో చెట్టుకుఉరేసుకున్న కార్ డ్రైవర్

**మైలవరం జనవరి 24: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం అనంతవరం కోళ్ల ఫారాల దగ్గర పొలాల్లో మైలవరం మండలం ముసుమల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు ( 45) కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు శనివారం చెట్టుకురేసుకుని బలవన్ మరణానికి పాల్పడ్డాడు పోలీసులు వివరాల ప్రకారం. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి ఆసుపత్రికి వెళ్తున్నాను అని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లారు శనివారం ఉదయం అనంతవరం సమీపంలో చెట్టుకురేసుకుని కనిపించాడు. అనంతవరం స్థానికులు స్థానిక మైలవరం పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ సుధాకర్, విచారణ జరిపి కేసు నమోదు చేశారు.